RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 317 పేజీలు - 08 గురువారం 09 అక్టోబర్ 2025

## మేడారం హుండీల ఆదాయం రూ.27 లక్షలు





**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 08 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల ఆలయ ప్రాంగణంలో నాలుగు నెలల క్రితం ఏర్పాటు చేసిన 20 హుండీల ను బుధవారం లెక్కించారు. ఈ హుండీల ద్వారా మొత్తం రూ. 27,00,177 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.**హుండీల వారీగా ఆదాయ వివరాలు:** సమ్మక్క హుండీ: రూ. 15,16,975, సారలమ్మ హుండీ: రూ. 10,96, 025, గోవిందరాజు హుండీ: రూ. 41,956, పగిడిద్ద రాజు హుండీ: రూ. 36,321, తడిసిన నోట్లు: రూ.8,900



బీసీ రిజర్వేషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు రేపు అంటే గురువారం (అక్టోబర్ 9) మధ్యాహ్నం 2:15గంటలకు వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరపున మరికొన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ న్యాయమూర్తులను కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై ఎడతెగని

# ఉత్కంఠ..

బీసీ రిజర్వేషన్లపై విచారణ వాయిదా..

హైకోర్టు విచారణ గురువారం కి వాయిదా

రోజంతా ఇరు వర్గాల హైవోల్టేజ్ వాదనలు





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్8:**బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ హైకోర్టు తీర్పును రేపటి (గురువారం)కి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2:15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా?.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా? అని కూడా ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ మిగతా2లో...

## స్థానిక ఎన్నికలకు

# నేడు నోటిఫికేషన్

హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్8:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని మిగతా2లో...

## గ్రూప్-1 అభ్యర్థులకు

# అండగా ఉంటాం

ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు

2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి

గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్8:** గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు మిగతా2లో...



2లో

బాణాసంచా తయారీ కేంద్రంలో

# పేలుడు

- మంటల్లో ఆరుగురు దుర్మరణం

పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు

ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

## జాతీయ భద్రతలో

# రాజీపడ్డ కాంగ్రెస్



ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు

ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు..?

తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

**తొలి అక్షరం/ముంబై, అక్టోబర్ 08:**2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానా శ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడు ల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## రెండు దగ్గు మందులపై నిషేధం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



2లో

## ఆర్టీసిని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

## పిసిసి చీఫ్ నివాసంలో

# ఇరు మంత్రుల భేటీ

- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్8:** తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మిగతా2లో...



2లో

## 12న పల్స్ పోలియో

# స్పెషల్ డ్రైవ్

ఐదు జిల్లాలను ఎంపిక చేసిన కేంద్రం

## 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

మంత్రులు,అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం



2లో



2లో

## జూబ్లీహిల్స్ ఎన్నికలో

# కలసికట్టుగా కృషి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

# బీసీ రిజర్వేషన్లపై ఎడతెగని ఉత్కంఠ..

(మొదటి పేజీ తరువాయి)

రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలా ఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు.ఇదిలా ఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం.. 2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు.అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని.. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు.

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరఫు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**తొలి అక్షరం/కోనసీమ,అక్టోబర్ 08:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటు న్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు.ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# రెండు దగ్గు మందులపై నిషేధం

**● ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 08:** రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్టాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణిం చి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రం లోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసం లో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళు తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.

# 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

**● మంత్రులు,అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**● ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం**

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 08:** ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులకు సిఎం చంద్రబాబు సూచించారు. విశాఖను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ నెల 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొననున్న ఈ సభను విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# 12న పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 08:** 12న రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. మన రాష్ట్రంలో పోలియో చివరి కేసు 2007లో నమోదు అయింది. మన దేశంలో 2011లో చివరి కేసు నమోదు అయింది. గత 3 సంవత్సరాలుగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర వైద్యారోగ్య శాఖ పేర్కొంది.ఈ నేపథ్యంలో.. ఆయా దేశాల నుంచి రాకపోకలు జరుగుతున్న దేశంలోని పలు జిల్లాల్లో పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఎంపిక చేయగా, అందులో మన రాష్ట్రం నుంచి 5 జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతోపాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.ఈ 5 జిల్లాల పరిధిలో 0-5 సంవత్సరాల వయసు పిల్లలు 17,56,789 మంది ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. వీరందరికీ ఈ నెల 12న స్పెషల్ డ్రైవ్‌లో పోలియో వ్యాక్సిన్ వేయనున్నారు. అప్పుడే పుట్టిన శిశువుల దగ్గర్నుంచి, 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ వ్యాక్సిన్లు వేయించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలో కలసికట్టుగా కృషి

**- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం**

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 08:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# ఆర్టీసిని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

**ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 08:**

బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు.కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# పిఆర్‌టియు మండలశాఖ సర్వ సభ్య సమావేశం మండల ప్రధానకార్యదర్శిగా మహమ్మద్ యాకుబ్

**● మండల అధ్యక్షులు గంగి శెట్టి రమేష్ కుమార్ అధ్యర్యంలో సమావేశం**





**పెద్దవంగర అక్టోబర్ 8 (తొలి అక్షరం):** మండలం లోని కిస్టు తండా ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో మండల శాఖ లో ఖాళీ ఐన మండల ప్రధాన కార్యదర్శి పదవికి పోచంపల్లి పాఠశాల లో పని చేస్తున్న మహమ్మద్ యకూబ్ పాషా ను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాగార్ల ముడి శ్రీధర్ . ఎన్నికల పరిశీలకులుగా నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కుల శ్రీనివాస్ రెడ్డి, బూసాని సోమయ్య గార్లు పాల్గొన్నారు. అదేవిదంగా మండల శాఖ ప్రధాన కార్యదర్శి గా పని చేసి గేజెటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందిన వెల్ది సురేష్ ను సన్మానించడం జరిగిందిజిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి. మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టి యు లక్షంగా పనిచేస్తుందని పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు అతి త్వరలో రావడానికి కృషి చేస్తుందని, 317 బాధితులను దశలా వారీగా వారి సొంత జిల్లాలకు పంపించడంలో కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ వేదికల్లో ఉత్తమ ఉపాధ్యాయులు గా సన్మానాలు పొందిన టీచర్స్ ను సన్మానించడం జరిగిందికార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు శివరాత్రి అంజయ్య. జిల్లా బాద్యులు మండల బాద్యులు విద్యా సాగర్, బాలరాజు, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, బోనగిరి వేణు మాధవ్, వెంకట శ్రీనివాస్ రావు, రవి, కవిరాజు,సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,సురేష్, ప్రదీప్, సురేందర్, వాణి, సువర్ణ, మహబూబీ, రామ తార. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

**● టిఎన్‌జిఓ ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్**

**● కేజీకేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్**

**● నేషనల్ స్థాయి లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడిన పాలకుర్తి రేవంత్ గౌడ్ మరియు జూడో లో రానిస్తున్నా హార్దిక్ గౌడ్ లను కల్లు గీత కార్మిక సంఘంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం**



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 08:**గౌడ విద్యార్థులు చదువు తో పాటు క్రీడాల్లో రాణించాలని టిఎన్ జి ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. మంగళవారం రోజున సంఘం కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైతన్య గౌడ్ మాట్లాడుతూ తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ నేషనల్ లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడటం అలాగే ఏటూరునాగారం కు చెందిన మేరుగు హార్దిక్ గౌడ్ జూడో క్రీడాల్లో రానిస్తుండటం సంతోష కరమణి అన్నారు. సంఘం ఇటువంటి కార్యక్రమం చేయాడం అభినందనియమని అన్నారు. అనంతరం రేవంత్ గౌడ్. హార్దిక్ గౌడ్ లను ఆత్మీయ సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. వసతి గృహసంక్షేమ అధికారి పొన్నం మానస గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ .వత్సవాయి సారయ్య గౌడ్ కేజీ కే ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్.గునిగంటి శోభన్ గౌడ్. కునూరు అశోక్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్ గడ్డం రాజమౌళి గౌడ్ గండు సదయ్య గౌడ్. రాంబాబు గౌడ్. మెరుగు రఘు గౌడ్. పాలకుర్తి మధు గౌడ్ మునిగాల సురేష్ గౌడ్ తో బెల్లం కొండ నరేష్ గౌడ్ పాటు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు..

# నాడు జర్నలిస్ట్ గౌరీ లంకేష్ మొదలుకొని..! నేడు సుప్రీంకోర్టు సీజేఐ వరకు.!

**దాడులు కొనసాగుతూనే ఉన్నాయి..!**

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..!**

**షాద్ నగర్ పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన..!**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** నాడు జర్నలిస్టు గౌరీ లంకేష్, నరేంద్ర దబోల్కర్ ,గోవిందు పన్సారే, మొదలుకొని ప్రస్తుత సుప్రీంకోర్టు (సిజెఐ) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని సుప్రీంకోర్టు (సిజెఐ) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన మతోన్మాద దుండగులను కఠినంగా శిక్షించాలని న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు జర్నలిస్ట్ మిద్దెల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని చీకట్లో నెట్టేందుకు కొందరు మనువాదులు మతతత్వం పేరుతో ఇలా ప్రవర్తిస్తున్నారని దీనిని ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలన్నారు ఇది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే కాదని భారత రాజ్యాంగం పైన దాడి జరిగిందన్నారు రాజ్యాంగానికి ప్రజాస్వామిక విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప రవీంద్రనాథ్ ఈశ్వర్ శ్రీను నాయక్ కృష్ణ కరుణాకర్ టీజీ. శ్రీనివాస్ బిజిలి సత్యం రాములు, చంద్రశేఖర్ తిరుమలయ్య బాలయ్య శివరాములు మందారం నరసింహులు లింగం తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**● అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**



**తొలి అక్షరం/గణపురం:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై న్యాయస్థానంలోనే దాడి చేయడాన్ని మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యంపై, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఈ దాడి దేశ చరిత్రలో చీకటి రోజు అని మండిపడ్డారు. న్యాయ వ్యవస్థకు ఉన్న గౌరవాన్ని దెబ్బతీయడం, అత్యున్నత న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం దేశ ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే సంఘటనగా పేర్కొన్నారు. ఈ ఘటన భారత న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం పట్ల జరిగిన నేరపూరిత దాడిగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, న్యాయస్థాన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముళ్ళ ఎల్ల స్వామి, మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, తిక్క రవి, ఇంజపెల్లి రవికుమార్, యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ దూడపాక పున్నం, మూల రఘు, పెండేలా తిరుపతి, సామర్ల సంపత్, ఆలూరు వీరస్వామి, చిట్యాల భద్రయ్య, ఎన్నేళ్ల సతీష్ పాల్గొన్నారు.

# జస్టిస్ సిజే గవాయిపై దాడి ప్రజాస్వామ్యం పై దాడి

**● దాడినీ తీవ్రంగా ఖండించిన కెవిపిఎస్**

**● జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**



**తొలి అక్షరం/మరిపెడ అక్టోబర్ 8:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సుప్రీంకోర్టు ఆవరణలోనే ఆర్ఎస్ఎస్ ముసుగులోని ఉన్న మతోన్మాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని, అరాచక న్యాయవాది బూటు కాలితో దాడి చేసిన ఘటనను ఖండిస్తున్నట్లు కేవీపీఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా కెవిపిఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందనీ తెలిపారు. అత్యున్నతమైన న్యాయస్థానం న్యాయమూర్తి పై బూట్ కాలుతో దాడి చేసే ప్రయత్నం చేయబోయిన న్యాయవాదిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేగాక ఆ న్యాయవాది చేత సిజెఏ కు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ అన్ని హక్కులు కల్పించిందని, మనువాద భావజాలంతో న్యాయస్థానంలో దాడికి పూనుకోవడం సిగ్గుచేటుఅన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులకు రాజకీయ సమాధి తప్పదు


**● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు**




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:**బీసీ రిజర్వేషన్ల అడ్డుకోవాలని రెడ్డి జాగృతి చూస్తుంటే వివిధ రాజకీయ పార్టీలో ఉన్న రెడ్డీలు ఎందుకు ఖండించడం లేదని రెడ్డీలు ఎటువైపో తేల్చుకోవాలని సమాజంలో ఉన్న చాలామంది రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారు అట్టడుగు హక్కుల కోసం.పోరాటం చేసి అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటు వడ్డారని వారిని ఎప్పటికీ మేము గౌరవిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసోజు విశ్వనాథం కాసోజు విశ్వనాథం,నేలపట్ల సత్యనారాయణ,సోమ మల్లన్న, నకిరేకంటి కాశయ్య గౌడ్,కేశ బోయిన శంకర్ ముదిరాజ్, వాసుదేవుల వెంకట నరసయ్య,చిక్కుల రాములు,సొల్లేటి రమేష్ గంజి బిక్షమయ్య, ఆదినారాయణ,వాడపల్లి సాయిబాబా,ఎరుకల శంకర్ గౌడ్,కస్తూరి దామోదర్, శంకరాచారి,కంది సూర్యనారాయణ,శ్రీను, వేణు,లాలయ్య గౌడ్, చాగంటి రాములు ముదిరాజ్,జె.ఇంద్రయ్య, వెంకట రాములు,బండారి గోవర్ధన్ గౌడ్,బండారి గోవర్ధన్,నాగరాజు, జేరి పోతుల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:**కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన బొల్లగొని చిన్న రామచంద్ర గౌడ్ కుమారుడైన రాంబాబు గౌడ్ వివాహ మహోత్సవ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



# న్యాయమూర్తిపై దాడిపై కేటీపీపీలో నిరసన




**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 08:** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం కెటిపిపి ప్రధాన ముఖద్వారం అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఎస్సీ , ఎస్టీ విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో చీకటి రోజని, భారత రాజ్యాంగం, ప్రజాస్వా మ్యంపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని దాడికి పాల్పడిన వారికీ తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సనతన దర్మం పిచ్చి ఎంత ముదిరింది అంటె దళితుడు ఐన సుప్రీంకోర్టులో సిజెఐ గవాయ్‌పై బూటు విసిరె స్థాయికి చేరింది. ఈ చర్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లు అందరు తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ , ఎస్టీ జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# రామాలయానికి నగదు అందజేత



**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 08:** ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా పరకాల వాస్తవ్యులు పోరండ్ల మంజులత రఘుపతి దంపతులు సీనియర్ లైఫ్ ఇన్స్పెక్టర్ రూ. 5016 ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు. ఆలయ అర్చకులు మునునూరి నరేష్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ పాల్గొన్నారు.

# నాటు బాంబు పేలి వ్యక్తి కాలుకు తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 08:**ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన కుంటమల్ల సాంబయ్య అనే రైతు జగన్నపేట సమీపంలో ఉన్న తన వరి పంట పొలంలో గట్లకు గడ్డి మందు పిచికారి చేస్తుండగా ఒకసారిగా నాటుబంబు పేలడంతో సాంబయ్య కాళ్లకు తీవ్ర గాయాలైనవి .వెంటనే కుటుంబ సభ్యులు ములుగు హాస్పిటల్ కు తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంబటి శివరత్నమ్మకు నివాళు లర్పించిన టీజెయు జిల్లా అధ్యక్షులు షానూర్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు,సూర్య తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జ్,ప్రముఖ వైద్యులు లయన్ అంబటి చెన్న కిష్టయ్య మాతృమూర్తి కీర్తిశేషులు అంబటి శివరత్నమ్మ దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారితోపాటు జర్నలిస్టులు కొండల్,నాగరాజు పాండు,తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లితో మందకృష్ణ మాదిగ భేటీ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పేంతవరకు ఆత్మగౌరవ పోరాటాన్ని నడిపించాలని పిలుపు.మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుని వారి నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దున్నపోతు అని సంబోధించి అవమానించడాన్ని నిరసిస్తూ మాదిగ జాతి చేస్తున్నటువంటి ఆత్మగౌరవ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లే విషయం మీద చర్చించడం జరిగింది.మన మధ్య అభిప్రాయ బేధాలు ఉన్నప్పటికీ ఆత్మగౌరవ విషయంలో జాతి మొత్తం ఒక త్రాటిపై నిలబడాలని కోరారు.పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పేంతవరకు ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించిన సిఐ పోలీసు సిబ్బంది



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** ఏఎస్ఐ తోకల శ్రీనివాసరావు నల్లగొండలో మృతి చెందారు. వారు మృతిచెందిన విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలోని పోలీసు స్టేషన్లో మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన సిఐ హనుమంత్,ఏఎస్ఐ సైదులు, పోలీసు సిబ్బంది.

## నూతన వధువరులను ఆశీర్వధించిన కల్లూరి రామన్న



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాధాపూర్ లోని శ్రీ సాయిరామ కళ్యాణవేదికలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి చిన్ననాటి మిత్రులు పిడుగు అయిలయ్య కుమార్తె శ్రీవల్లి-ఆనంద్ ల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## ఈనెల 10న ఎస్జిఎఫ్ఐ జోనల్ 69 క్రీడా పోటీలు

**సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ స్పష్టం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** ఫరూక్ నగర్ మండలం ఎంఈఓ నేతృత్వంలో 69వ ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని జోనల్ సెక్రెటరీ సీనయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అండర్ 14 బాయ్స్, అండర్ 17 బాయ్స్ క్రికెట్ సెలక్షన్స్ జరగనున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాల నుండి ఒక్కో విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు పంపించవలసిందిగా కోరారు. విద్యార్థులు తమ సొంత క్రీడకిట్టుతోనే హాజరు కావాల్సిందిగా కోరారు.షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ 10 తేది నా శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.మరినీ వివరాల కోసం కింది నెంబర్ ని సంప్రదించగలరు 9949042000

## ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్08:** మాడుగులపల్లి మండల పరిధిలోని గారకుంటపాలెం, గ్రామంలో బుధవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో. నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రంను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా గుర్రప్ప గూడెం, ఆగా మోత్కూర్ చిరుమర్తి,పాములపాడు గ్రామాలలో డిపిఎం సోమయ్య, మండల ఏపిఎం మధుసూదన్ లు కలిసి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకానికి అప్పజెప్పి నష్టపోతున్నారనే భావనతో ప్రభుత్వమే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రైతుల నుండి నేరుగ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు కూడా సంఘాలకు సహకరిస్తూ తన వ్యవసాయ భూమిలో కోసినటువంటి పంటను నాణ్యతగా పచ్చి మరియు తాలు లేకుండా చూసుకుని ఐకేపీ సెంటర్లకు తీసుకువస్తే సెంటర్లు నిర్వహిస్తున్నటువంటి సంఘా సభ్యులు ధాన్యం మ్యాచర్ను బట్టి వెంటనే కాంటాలు వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రేడ్ ఏ రకానికి 2389, సాధారణ రకానికి 2369 గా ప్రభుత్వం నిర్ణయించిందని సన్నాలకు 500 బోనసు కూడా అందిస్తుందని,రైతులు ఇది గ్రహించి సంఘాలకు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరోజ పావని, ఇన్చార్జ్ ఎంపీడీవో సంగీత, శివరాం కుమార్,సీసీలు రమణ,ప్రసాద్,సంఘ అధ్యక్షులు సోమయ్య,సావిత్రమ్మ, రేణుక,అనిత, సలోమి,సరిత పాల్గొన్నారు

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతుడికి ఆర్థిక సాహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాచమళ్ళ మల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000/- రూపాయలు ఆర్థిక సాహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాద భూపాల్, బత్తిని ప్రవీణ్, ఆవుల శ్రీను, పుట్ట నర్సి రెడ్డి,ఆవుల విష్ణు, బండి యాదగిరి, సురిగెల కనకయ్య, తండా బిక్షం,ఉడుతల సిద్ధి రాములు,బండి చంద్రయ్య, తండ ఏకస్వామి, కమ్మగాని సుదర్శన్, సురిగెల మహేష్, ఉడుతల సురేష్ , భాషబోయిన లింగం, తదితరులు పాల్గొన్నారు.


## మునుగోడు ఎమ్మెల్యే రాజాగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల విప్లవ్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ప్రజా నేత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మనవరాలు పుట్టిన సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ గౌడ్, కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే తన డ్రైవ్ తో ప్రారంభించి,బత్తుల విప్లవ్ గౌడుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు కొండూరు వెంకటయ్య, కొయ్యడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్ గుప్తా, అంతటి బాలరాజు గౌడ్, పాక చిరంజీవి, రావుల స్వామి, కొరగోని లింగస్వామి, ఎండి కరీం, తొర్పునూరి రవి గౌడ్, బొంగు శ్రీనివాస్ గౌడ్, కేతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర్ధవంతమైన నాయకున్ని ఎంపిక చేసుకోవాలి

- ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యావేత్త తొర్ర విష్ణు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ,విద్యావేత్త తొర్ర విష్ణు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకోసం పనిచేసే సమర్ధవంతమైన నాయకున్ని ఎంపిక చేసుకోవాలని ఓటర్లను కోరారు.పొద్దుగాళ్ల లేచిన దగ్గర నుంచి ఉద్దేర మాటలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే వ్యక్తులు మనకి అక్కరకురారు అని అన్నారు.మనకి ఆపద వస్తే కుటుంబ పెద్దలెక్క మనకోసం నిలబడే మనసున్న మారాజును ఎంపిక చేసుకోవాలని అన్నారు . చెడు అలవాట్లు ఉన్న వ్యక్తులను రాజకీయాల నుంచి మీరే బహిష్కరించాలని కోరారు . అవినీతి పరుడు , అత్యాశ పరుడు లీడర్గా ఎదుగాలేడని అలాంటి వారికి మీ అమూల్యమైన ఓటుని వేసి అందలం ఎక్కించవద్దని అన్నారు. ప్రజాశ్రేయస్సే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తులకే పట్టం కట్టాలని అన్నారు.కాబట్టి ప్రజలారా తస్మాత్ జాగ్రత్త రాజకీయ రాబందులను గుర్తిచండి వారిని రాజకీయాల నుంచి తరిమివేయండి.ఓటు మీదే గెలిపించే సీటు మీదే వాళ్లకి గుణపాఠం నేర్పే గునపం మీరే ఆలోచించుకోండి అసలైన సేవకుణ్ణి ఎన్నుకోండని ప్రజలను కోరారు.

## మోటాకోండూర్ సిపిఎం మండల కమిటీ సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారంకై వెన్నంటి ఉండే సిపిఎం పార్టీ అభ్యర్థులని గెలిపించండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పిలువు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)సిపియం మోటకొండూరు మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో కొల్లూరు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికై ముందుండి పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లోఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజానీకానికి పిలుపునిచ్చారు. మోటకొండూరు మండలం ఏర్పడ్డ తర్వాత ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు రైతుల సమస్యలు మహిళల సమస్యలు అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముందుండి పోరాటం చేశారన్నారు.మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటుకు గురైందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మండల సమగ్ర అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. మండలంలో అన్ని గ్రామాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని, మండలంలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నిరంతరం అనేకవిదాలుగా పోరాటం చేస్తున్నామన్నారు.పిట్టలగూడెం గ్రామంలో సంచార జాతులుగా ఉన్న వారికి నక్కల కులం సర్టిఫికెట్ ఇప్పించడంలో సిపిఎం పార్టీ పాత్ర కీలకమైనదని మాటూరు గ్రామంలో రైతులకు భూమి పట్టాలు ఇప్పించడంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచి పట్టాలిప్పించిన చరిత్ర ఉన్నదని ఆరెగూడెం గ్రామంలో నూతన రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ఆఫీసు జిల్లా కలెక్టర్ వరకు కార్యక్రమాలు తీసుకొని రేషన్ షాప్ ఏర్పాటు కోసం సిపిఎం పార్టీగా కృషిచేయడం జరిగిందని మండలంలో అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలు అనేకంగా ఉన్నాయని ఎన్నికల తర్వాత గ్రామాల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుపోవడం కోసం కార్యక్రమాలు తీసుకొని పనిచేస్తామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఇప్పటికైనా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు,మండల కమిటీ సభ్యులు వడ్డేబోయిన మహేందర్,చిన్నబత్తిని రోమన్, చెరుకు అనిల్,కొల్లూరి నాగరాజు, వంగపల్లి సాయిలు,కాంబోజు యాదయ్య,బందెల పోచయ్య, మొగిలిపాక నరసింహ, మామిడాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన

- సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- అడ్లూరిపై ఈగ వాలిన మాదిగలు సహించరు
- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ నల్ల బ్యానర్ ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమాన్ని మలచి ఆందోళనలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరాఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రిపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని దళిత మంత్రిగా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ సమన్వయం చేశారు.నిరసనలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ,ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరి రవి కుమార్ మాదిగ,వి ఎచ్ పి యస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దా రెడ్డి, సీనియర్ నాయకులు రంచెర్ల నర్సింగ్ రావ్ మాదిగ,భైరపాక శ్రీను మాదిగ,పంగ కిషన్ మాదిగ, చింతల నాగరాజు మాదిగ,మాజీ ఎంపీటీసీ భైరపాక ఆనంద్ మాదిగ,భూపాల్లి కేశవులు మాదిగ,కళ్లెం నరేష్ మాదిగ,కందుల స్వామి మాదిగ,గ్యార కుమార్ మాదిగ,సుంచు మహేష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై మతోన్మాదుల దాడిని ఖండించండి

● పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు అత్యున్నతమైన టువంటి భారత రాజ్యాంగంపైన జరిగిన దాడిగా పరిగణించాలి.దాడిని ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాద భావజాలం కలిగినటువంటి రాకేష్ కిషోర్ అని న్యాయవాది కోర్టు ఆవరణలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడికి యత్నించడం సిగ్గుచేటు అని రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేయవలసినటువంటి ప్రజా ప్రభుత్వాలే ఇటువంటి మనువాదులకు అండగా ఉండటం కూడా ఇటువంటి చర్యలను ప్రోత్సహించినట్టు అవుతుంది అని వారు అన్నారు. ద్వేషాలను విద్వేషాలను మనోభావాలను భావోద్వేగాలను రెచ్చగొడుతున్నటువంటి సంఘ పరివార్ భావజాలం వ్యాప్తి చెందడంతో ఈ దేశంలో ఇటువంటి చర్యలు క్రమంగా జరుగుతూ ఉన్నాయి.ఈ దేశాన్ని పరిపాలిస్తు న్నటువంటి మనువాద వారసులు పూర్తిగా ఈ చర్యకు బాధ్యత వహించి ఈ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధమైనటువంటి వ్యవస్థపై దాడి చేయడం అంటే భారత ప్రజాస్వామ్యంపైనే దాడి చేయడం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలి.వామపక్షవాదులు ప్రజాస్వామ్యవాదులు మానవవాదులు హక్కుల కార్యకర్తలు పలు ప్రజా సంఘాలు ఈ నిరసన కార్యక్రమాలకు మద్దతు ఇచ్చి ఇటువంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుం డా గట్టిగా బుద్ధి చెప్పాలి అని వారు పిలుపు ఇచ్చారు. భారత ప్రధాన న్యాయమూర్తిపైన జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించినప్పుడే ప్రజాస్వామ్య మరియు న్యాయ వ్యవస్థకు పూర్తి రక్షణ కల్పించినట్టు అవుతుంది. అప్పుడే న్యాయ వ్యవస్థను ప్రతి ఒక్కరు కూడా రక్షించుకోగలమని వారు అన్నారు.వీరితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఖయ్యూం,ఎండి సలీం,గుడ్డేటి సుర్జిత్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రాజశేఖరరెడ్డి,ఎక్కరాజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గం నుంచి పొన్నం ప్రభాకర్‌ను భర్తరఫ్ చేయాలి

- సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- రామన్నపేట పట్టణం లో ఎమ్మార్పియస్ నిరసన
- అడ్లూరి పై ఈగ వాలిన మాదిగలు సహించరు
- ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,
- ఎమ్మార్పియస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:** యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట పట్టణం లో ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ నల్ల బ్యానర్ ప్రదర్శన తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ లు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమాన్ని మలచి ఆందోళనలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగ ల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరాఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడంవిడ్డూరమని దళిత మంత్రి గా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం లో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.నిరసన లో..- ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ- ఎమ్మార్పియస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ- ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ,మేడి శంకరయ్య,కక్కిరేణి రవి ముత్యాల సాయిలు,గాదె సురేష్ నోముల లింగస్వామి నోముల మల్లేష్, రామచంద్రం నోముల లక్ష్మణ్, నోముల ప్రతాప్,నోముల శంకర్,నోముల లింగయ్య,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్.గవాయిపై దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

న్యాయవాది దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వెలి జర్ల గ్రామస్తులు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** బిఆర్. గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ, సామాజిక సమానత్వం మీద దాడి చేసినట్లే. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని వెలి జర్ల అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రజాసంఘాలు అన్నారు.ఫరూక్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో ప్రధాన న్యాయమూర్తి గవాయి దాడిని ఖండిస్తూ... న్యాయవాది రాకేష్ కిషోర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... బి.ఆర్. గవాయికి సంఘీభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు పూర్తి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఒక న్యాయవాది కుల అహంకారంతో మతోన్మాద ఆహంకారంతో బూటు విసిరి దాడి చేయడానికి ప్రయత్నించారు.ఇది ముమ్మాటికి భారత ప్రజాస్వామ్యం మీద భారత రాజ్యాంగం మీద భారత న్యాయ వ్యవస్థ మీద దాడి చేయడమేనని అన్నారు. దోషి ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని కులాలు, మతాలు సమైక్యంగా మెలిగే విధంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ప్రజాసంఘాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షంతో తడిసిన వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

● ధాన్యం కొనుగోలను వెంటనే ప్రారంభించాలి

● సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:** రాత్రి కురిసిన అకాల వర్షం మూలంగా మునిపంపుల దాన్యం కొనుగోలు కేంద్రంలో వరదకు కొట్టుకుపోయి తడిసిన వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని లెవలింగ్ చేసి రైతులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేసి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం కోతలు ప్రారంభమై వారం గడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతుల ఆందోళనకు గురవుతున్నారని వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని. మునిపంపుల ధాన్యం కొనుగోలు కేంద్రం ఏటవాలుగా ఉండడంతో చిన్న వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి చెరువులో పడుతున్నదని ప్రతిసారి రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. మార్కెట్లో పోసి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, సహాయ కార్యదర్శి గంటపాక శివకుమార్, నాయకులు జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్ర శేఖర్, బూడిద బిక్షం, గునుగుంట్ల సత్యనారాయణ,కుక్కడపు స్వామి, పులిపలుపుల నాగార్జున, మామిండ్ల నాగార్జున, కంభంపాటి ఉప్పలయ్య, పొన్న ఉప్పలయ్య, శిరీషాల యాదగిరి, నోముల నర్సిరెడ్డి, గంటపాక సాయికుమార్, మేకల శివప్రసాద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటకు మహర్దశ

● ఎంపీ బలరాం నాయక్ కృషి ప్రశంసనీయం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 8:** మెగా మెయింటైనెన్స్ డిపో ఏర్పాటుతో మానుకోటకు మహర్దశ ఏర్పడిందని పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని వరంగల్, మహబూబాబాద్ మధ్య మెగా ఫైట్ మెంయిడైనెన్స్ డిపో స్థాపనకు సంబంధించి చేపట్టిన ప్రణాళికలో కీలకంగా పనిచేసి అంబ్రెల్లా వర్క్స్ కిందరూ.. 908.15 కోట్లతో మెగా మెయింటైనెన్స్ డిపో ఏర్పాటు కోసం నిధులు సాధించడంలో మాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కృషి ప్రసంశనీయం జిల్లాలోని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దేశం వ్యాప్తంగా రైలు ప్రయాణానికి గణనీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో, కోచింగ్, ఫ్రైట్ ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిన కేంద్ర రైల్వే శాఖ వరంగల్ – మహబూబాబాద్ మధ్యలో మెగా ఫైట్ మెంయిడైనెన్స్ డిపో స్థాపనకు నిర్ణయం తీసుకుంది.ఈ విభిన్న అభివృద్ధి కార్యక్రమాలు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నిరంతర ప్రయత్నాలు, దౌత్యం, సమర్థ ప్రతినిధిత్వం వల్లనే సాధ్యమయ్యాయి. దక్షిణ మధ్య రైల్వే శాఖ సంబంధిత అధికారులతో కూడా పలుమార్లు సమావేశమై మహబూబాబాద్ కు ఈ అవకాశాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర వహించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో ఈ తరహా మెయింటైనెన్స్ డిపో రావడం ఇదే తొలిసారి.ఈ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చాక సుమారు 300 ఎకరాల భూమిలో POH వర్క్‌షాప్, ROH డిపో, ఫ్రైట్ ఎగ్జామినేషన్ సదుపాయాలు ఏర్పడతాయి. ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాక, రవాణా రంగ అభివృద్ధికి పెద్ద ప్రోత్సాహం అవుతుంది.ఈ ప్రాజెక్ట్ తీసుకురావడంతో పాటు నిధులుకేటాయింపు చేయించడంలో క్రీయాశీలక పాత్ర పోషించిన మాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కు ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## శంకరన్నా.. కృతజ్ఞతాభివందనం...

● ఆఫీసర్స్ కాలనీలో రెండు సిసి రోడ్ల పనులు ప్రారంభం..

● నేడు ప్రారంభమైన రహదారుల పనులు..

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** శంకరన్నా.. కృతజ్ఞతాభివందనం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీ ఫేజ్ టు లో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్న నేపథ్యంలో గతంలో ఈ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెండు సిసి రోడ్లను మంజూరు చేశారు. బుధవారం ఈ సీసీ రోడ్లకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మహేందర్ రెడ్డి, శ్యాంప్రసాద్, అక్రమ్, రమేష్, వినోద్, శ్రీనివాస్ రావు, ఫక్రుద్దీన్, రహీం, సుబ్బారావు, సయ్యద్ ఖాదీర్, బచ్చలి నరేష్, అనిల్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నూతన డిజిపి శివధర్ రెడ్డిని అభినందించిన భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ క్యామ మల్లేష్ బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపి బత్తుల శివదర్ రెడ్డిని కలిసి, అభినందించినారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో చేరికల పర్వం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తుర్కపల్లి మండలానికి చెందిన దయ్యంబండ తండా,మంచిరోని మామిళ్ల,బబ్లు తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన 200 మంది నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పలుట్ల బాబయ్య..



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 8:** మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దాసరి నాగరాజు, కూతుర్లకు నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పలుట్ల బాబయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. మోషినిఅలీ, రాములు గౌడ్, చిర్ర, మల్లయ్య నరేందర్ రెడ్డి, గంగాధర్, పుల్లెంల ఏడుకొండలు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్సిటీకి డిసెంబర్లో శంకుస్థాపన..!



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 08:** సమ్మక్క, సారక్క జాతీయ గిరిజన విశ్వవిద్యాలయానికి ముందడుగు పడింది. మంగళవారం యూనివర్సిటీ లోగోను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భవన నిర్మాణాల ముహూర్తంపై సూత్రప్రాయ నిర్ణయానికి వచ్చారు. డిసెంబర్ లో ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే కేంద్రం రూ.880 కోట్లు కేటాయించింది. ఇటీవలే రూ.25కోట్లతో ప్రహరీ పనులు ప్రారంభమయ్యాయి.

## అందరూ బాగుండాలి సలీం భాయ్...

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** అందరూ బాగుండాలి సలీం భాయ్.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్టు సలీం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనను సత్కరించు కున్నారు. జర్నలిస్టుగా సలీం భాయ్ పదిమందికి సమాచార సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ సమాజంలో మన వెంట వచ్చేది మంచి తప్ప మరొకటి ఉండదని ఇతరుల ప్రయోజనాలు కోరుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని సూచించారు. సలీం వెంట సీనియర్ జర్నలిస్టులు కెపి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## కటాక్షపూర్ రోడ్డులో వాహనదారుల ఇబ్బందులు

**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 08:**ములుగు జిల్లా ఏటూరు నాగారం-హన్మకొండ మధ్య కటాక్షపూర్ వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారాయి. చెరువు మత్తడి తగ్గకపోవడంతో వన్ వే ద్వారా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో రెండు వైపులా కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఒక్కో వాహనాన్ని నెమ్మదిగా పంపిస్తుండడంతో కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. హన్మకొండ, ములుగు వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## రామన్నపేటలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

**- ఎండి అంజాద్ టిఆర్ఎస్ మైనార్టీ నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆశీస్సులతో రామన్నపేటలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని టిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎండి అంజద్ పత్రికా ప్రకటనలో తెలిపినారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు ఖాయం

**ఎస్.కె చాంద్ సార్ టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:** రామన్నపేట మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ సార్ పత్రిక ప్రకటనలో తెలిపినారురామన్నపేట మండల వ్యాప్తంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల కు వివరిస్తూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన పనితీరును ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపినారు

# బీసీ రిజర్వేషన్ల అమలుపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హైకోర్టులో పిటిషన్

**• బలహీనవర్గాలకు అనుకూలంగా పిటిషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 9ను అమలు చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం హైకోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తో కలిసి ప్రభుత్వానికి మద్దతుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు తో కలిసి ఆయన పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల రాజకీయ అభ్యున్నతికి పాటుపడే విధంగా తీసుకువచ్చిన ఈ రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని న్యాయస్థానాన్ని ఆయన సమర్పించిన దరఖాస్తు ద్వారా కోరారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియపై జరుగుతున్న వివాదం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హైకోర్టును ఆశ్రయించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉండగా 42% రిజర్వేషన్ల ప్రక్రియ అంశాన్ని ముందుగా తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషనర్‌కు ఇటీవలే సూచించి దరఖాస్తును తిరస్కరించిన విషయం ఈ సందర్భంగా అందరికీ తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వంగా గోపాల్ రెడ్డి ఈ రిజర్వేషన్ల జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.పిటిషనర్ తన వాదనలో కీలక అంశాలను ప్రస్తావించారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయగా.. ఇప్పటికే ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ఈ మొత్తం రిజర్వేషన్లు కలిపితే 67 శాతానికి చేరుతాయని.. ఇది ముమ్మాటికీ 50 శాతం పరిమితిని మించి ఉంటుందని గోపాల్ రెడ్డి తరపు న్యాయవాది వాదించారు. అంతేకాకుండా ఈ రిజర్వేషన్లు పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కి విరుద్ధమని, ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఆయన వాదించారు. అయినప్పటికీ ఈ అంశాన్ని హైకోర్టులో తెలుసుకోవాలని చెప్పడంతో ఇప్పుడు 42% రిజర్వేషన్ల అమలు కోసం హైకోర్టులో కీలక దశగా చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈరోజు జరిగే వాదనలకు ముందు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిజర్వేషన్ల అమలు కోసం పిటిషన్ వేయడం ఇప్పుడు సంచలనంగా మారుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వెంట జాజుల శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ అంగన్వాడి స్కూల్‌లో పోషణ అభియాన్ కార్యక్రమం

**• అంగన్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ, జె.శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 08:** షాద్ నగర్ పట్టణంలో నెహ్రూ కాలనీలో ఉన్న అంగన్వాడి స్కూలులో అంగన్వాడి టీచర్ పద్మ ఏర్పాటుచేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమమునకు , ప్రక్కలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాస్ ను ఈ కార్యక్రమం నకు అంగన్వాడి టీచర్ పద్మ ఆహ్వానించారు. అంగన్వాడి స్కూల్ వచ్చిన బాలింతలకు మరియు గర్భవతులకు హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు పోషకాహారం యొక్క ఉపయోగాలు గురించి తెలియజేశారు. పోషకాహారము మానవ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుందని, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని, ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, బరువు నియంత్రణకు సహాయం చేస్తుందని, మరియు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, పోషకాహారం రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుందని , జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ఈ పోషకాహారం చర్మం, జుట్టు మరియు ఆకృతిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు తెలియజేశారు అందువలన అందరూ స్త్రీలు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. **పోషక ఆహారంలో ముఖ్యమైన అంశాలు :- పండ్లు మరియు కూరగాయలు :-**ఇవి విటమిన్ లను, మినరల్స్ ను , మరియు యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయని చెప్పారు. **ధాన్యాలు :-**ఇవి ఫైబర్ మరియు శక్తిని అందిస్తాయని **ప్రోటీన్లు :-**ఇవి కండరాల పెరుగుదలకు మరియు మరమత్తుకు సహాయం చేస్తాయని, **కాల్షియం :-**ఇది ఎముకల ఆరోగ్యానికి మరియు దృఢత్వానికి చాలా అవసరం అని, **నీరు ,:**-నీరు శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది అని మరియు విషాన్ని తొలగిస్తుందని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడి టీచర్ పద్మ, అంగన్వాడి ఆయా కళావతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశాలు మరియు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు అని అంగన్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ తెలియజేశారు.

## ఘనంగా క్రాంతి హైస్కూల్లో శ్రీరాముల జనసేన్ పుట్టినరోజు వేడుకలు

**• క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**







**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హైస్కూల్ చంద్రుగొండ లో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ సమక్షంలో శ్రీరాముల జనసేన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా క్రాంతి హై స్కూల్ లో విద్యార్థి భవితవ్యం నాలుగు గోడల తరగతి గది నుండి మెరుగు పడడం జరుగుతుంది. అని క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని యొక్క పాత్ర పటాలకు కాకుండా మానవ శ్రమ విలువలకు తావివ్వాలని సమాజం యొక్క పోకడని గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శ్రీరాముల జనసేన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ, కేక్ కట్ చేయడం జరిగింది. అదేవిధంగా శ్రీరాముల జనతన్ జనసేన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకలను క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పి, సుమన్,జి సంపత్, సిహెచ్ సూరయ్య, సిహెచ్ రాజమౌళి, అప్పం సదానందం, బిర్రు రమేష్,సుధాకర్ కొయ్యడ, శ్రీధర్, ఉపాధ్యాయనీ లు ఈ, మాధవి,శిల్ప,రవళి,పద్మ,కవిత, సంధ్యారాణి, రమ దేవి, పి ఈ టి అనిత లు మరియు విద్యార్థిని,విద్యార్థులు ఆయా లు సంధ్యా,హైమా,డ్రైవర్ శ్రీనివాస్, పొన్నాల స్వామి లు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

**• నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తా**

**• గర్దాసు విక్రమ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:** ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి గ్రామంలో నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామంలో అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం అందరి ఐక్యమత్యంతో ముందుకు సాగుతానని ఒక యువ నాయకునికి అవకాశం కల్పించాలని గ్రామంలో డిగ్రీ ఆ పై స్థాయి చదివిన అన్న తమ్ములకు అక్క చెల్లెళ్లకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తానని గ్రామంలో పెద్దలను అక్క చెల్లెలను అన్నాతమ్ములను ఆత్మీయ బంధువులను అందరిని కలుపుకొని వారి సలహాలు సూచనలు తీసుకొని ఐక్యమత్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా చూపిస్తాననిఒక యువ నాయకునిగా మీ ముందుకు ఇంద్రపాలనగర ప్రజలే నా దేవుళ్ళుగా భావిస్తూ ఒక్కసారి ఇంద్రపాలనగరం సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరుతూమీ గర్దాస్ విక్రమ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**• టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ జక్కుల సారయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సింగారపు అనిల్. గాలి రాజు సింగారపు దిలీప్ సింగారపు తరుణ్ జక్కుల శ్రీనివాస్ వీరు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారి నాయకత్వంలో పనిచేయడానికి పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి రంజిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి సీతారాంపురం నాయకులు కట్కూరి కొండల్ రెడ్డి,జక్కుల రాజు, కత్తుల సురేందర్,కోల వెంకన్న,జక్కుల రవి సింగారపు ప్రవీణ్ కంచరదాసు రెడ్లవాడ మాజీ ఎంపీటీసీ రవి చంద్రయ్య,గోపతి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లివాడ గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్

**రామన్నపేట టిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 8:**పల్లివాడ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని టిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపినారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆశీస్సులతో కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో అందరినీ కలుపుకొని ఐక్యమత్యంగా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని గత 30 సంవత్సరాల నుంచి గ్రామాన్ని మాత్రమే నమ్ముకుని గ్రామ ప్రజలే దేవుళ్ళు అనుకొని ఏ లాంటి వ్యాపారాలు లేకున్నా ఆర్థిక వనరులు లేకున్నా పార్టీ ని నమ్ముకుని పల్లివాడ గ్రామ ప్రజలే నా ఆత్మీయ బంధువులు అనుకొని ముందుకు సాగుతున్న ఒక్కసారి పల్లివాడ గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలనుగ్రామ పెద్దలనునా అక్క చెల్లెలను అన్నదమ్ములను ఆత్మీయ బంధువులను మనస్ఫూర్తిగా కోరుకుంటూ పల్లివాడ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి మీ ఆత్మీయ సోదరుడు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ తెలిపినారు

# కాసు వెంకటేశ్వర్ రెడ్డి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి వాస్తవ్యులు కాసు వెంకటరెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహంలో పార్థివ దేహంపై పూలమాల వేసిన నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ,గుంటుపల్లి ప్రభాకర్ రావు,వజ్రాల వెంకట్ రెడ్డి బోల్ల శివకుమార్ తదితరులు మృతదేహన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిన్నబోయినపెల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ మహిళ కమిటీ ఎన్నిక...





**తొలి అక్షరం/ములుగు,అక్టోబర్08:**మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల అధ్యక్షుడు చిటమట రఘు గారు ముఖ్యఅతిధులుగా విచ్చేసినారు.బిఆర్ఎస్ బాకీ కార్డును గ్రామ ప్రజలకు వివరించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం...దొరల పాలన వీడండి, ఇంటింటికి వచ్చే ప్రజాపాలనను ఆశీర్వదించి గెలిపించండి... గత పదేండ్లలో జరగని అభివృద్ధి ములుగు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్న మంత్రి సీతక్కఈ సందర్భంగా చిటమట రఘు గారు మాట్లాడుతూ...ఒక దళిత నాయకుడే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి...ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ప్రతి నిరుద్యోగికి 3016/-కేజీ టు పీజీ నిర్బంధ విద్య ప్రతి ఇంటికో ఉద్యోగం పోడు భూముల పట్టా ముస్లిం మైనారిటీలకు 12% రిజర్వేషన్లు ST,గిరిజనులకు 12% రిజర్వేషన్లు అమరుల కుటుంబంలో ఒకరికి లేదా అర్హత ఉంటే ఇద్దరికి ఉద్యోగ అవకాశం ఉక్కు ఫ్యాక్టరీ వాని తాత జేజమ్మ మెడలు వంచి తెచ్చే బాధ్యత నాది అన్న చంద్రికాక కెసిఆర్ లక్షల కోట్ల అవినీతి చేసిన బిఆర్ఎస్ పార్టీ అక్రమాలను వెల్లడించారు.గత బిఆర్ఎస్ 10 ఏళ్ల బాకీ కార్డును ప్రజలకు వివరించారు.అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికలల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి. ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుందాం. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పై విషం కక్కుతున్నారు. ఏటూరునాగరం మండలానికి బస్ డిపో, సెంట్రల్ లైటింగ్, అగ్నిమాపక భవనం, గ్రామ గ్రామన సిసి రోడ్లు, ముస్లిం కమ్యూనిటీ హాల్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, కొండాయి బ్రిడ్జికి 16 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ.ఉచిత కరెంటు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పడ్డారని గుర్తు చేశారు.**కమిటీ సభ్యుల వివరాలు:** అధ్యక్షురాలు :ఎస్కె యాఖు ఉపాధ్యక్షురాలు: 1).చితిబోతుల వినోద 2).మామిడి లావణ్యప్రధాన కార్యదర్శి:ఎస్కె నూర్జన్57) బూత్ ఇంచార్జి:1.చాడ సుమలత2.జరుపుల స్వాతి,3.పాక సమ్మక్క, 4.లక్ష్మి58) బూత్ ఇంచార్జి:1.దొడ ఉషమ్మ2.దొడ శంకరమ్మ3.తిప్పని రాజేశ్వరి మహిళలను నియమించారు... ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య,యూత్ నాయకుడు ఠాగూర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు,కుంభం రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూసాని నరేష్,గంట ఠాగూర్, పాయిని నర్సయ్య, ప్రసాద్, సంతోష్, రాకేష్, సురేష్, డింపుల్, కిషోర్,సైదులు,రాములు, ఏలోనూ, నీలం శ్రీనివాస్,అశోక్, అఖిల్, ఎస్కె పాషా,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు

**రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని పట్టుకున్న కెయుసి పోలీసులు**



**తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్08:** గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కె యు సి పోలీసులు పట్టుకున్నారు.హనుమకొండ ఏ సి పి పి. నర్సింహారావు కేసు వివరాలు తెలుపుతూ రూ. 20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని, వారిని విచారించగా ఏ1: రాను హెూస్సైన్, తండ్రి పేరు: అల్తాఫ్ హెూస్సైన్, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి : పెయింటింగ్ పని ఆర్/ఓ సుకరుర్కుతి, కోచ్ బెహార్, దిన్హత, బెస్ట్ బెంగాల్ రాష్ట్రము అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, తండ్రి పేరు : సిరెన్ బర్మన్, ఆర్/ఓ సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మరియు కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, ఇట్టి విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు అయిన ఏ2: నూర్ మహమ్మద్ మియా, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: సెంట్రింగ్ పని, ఆర్/ఓ కోచ్ బేహార్, దిన్హత, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్ముతే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకోని వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని తేది: 04-10-2025 కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలిస్ వారిని చూసి భయపడి తేది: 06-10-2025 వ రోజు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చి మంగళవారం హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపు లోకి తీసుకొని గంజాయి సిజ్ చేసినాము అని, వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ తరలించినాము అని తెలిపి ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని తెలిపినారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏ సి పి కె యు సి పి ఎస్ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ ను, ఎస్ ఐ ఎ.కళ్యాణ్ కుమార్ ను మరియు పెట్రోలింగ్ పోలీసులను అభినందించినారు.

# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- 15 రోజులలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు పూర్తి స్థాయిలో డాక్యుమెంట్ లు అందించాలి
- జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**తొలి అక్షరం/ఖమ్మం అక్టోబర్ 8:** పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం నిర్వహించిన జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ డాక్యుమెంట్ లను నిబంధనల ప్రకారం ఫాలో అప్ చేస్తూ రాబోయే 15 రోజులలో పూర్తి స్థాయిలో జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత 3 నెలలకు సంబంధించి ఆర్.బి.ఎస్.కే. పని తీరుపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పోక్సో కేసుల నమోదు, వాటిపై తీసుకున్న చర్యలు వివరాలను కలెక్టర్ తెలుసు కున్నారు. పోక్సో చట్టం ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, సిడిపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం




**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్08:**ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుం డడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహన దారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రదానం రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాలని ముఖ్యంగా ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని అలాగే రోడ్లపై వినియోగం లో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్ష కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాకపోకల కు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుక వచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం" అని సీపీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

# మాస్ జాతర నుంచి మరో పాట

## ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ





రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.




# 70లోనూ అదే స్టైల్!





వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని మెగాస్టార్ చిరంజీవి మరోసారి నిరూపించారు. 70 ఏళ్ల వయసులోనూ ఆయన తన స్టైల్, ఎనర్జీతో అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఇటీవల రవి స్టూడియోస్ నిర్వహించిన ఒక ప్రత్యేక ఫొటోషూట్‌లో చిరంజీవి పాల్గొన్నారు. తన నివాసంలో జరిగిన ఈ షూట్‌లో ఆయన ఐదారు రకాల కాస్ట్యూమ్స్ మార్చి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ఫొటోలలో చిరంజీవి లుక్స్ చూసిన నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. “70 ఏళ్లలో కూడా 40 ఏళ్ల కుర్రాడిలా అదరగొడుతున్నారు” అంటూ ప్రశంసలతో కామెంట్లు పెడుతున్నారు. ఆయన ఫిట్‌నెస్, గ్రేస్ చూసి ముగ్ధులవుతున్నారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలోని ఓ పాటలో చిరంజీవి స్టైలింగ్‌పై కొన్ని విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కొత్త ఫొటోషూట్‌తో ఆ విమర్శలన్నింటికీ ఆయన స్టైలిష్‌గా సమాధానం ఇచ్చారని అభిమానులు భావిస్తున్నారు.సినిమాల విషయానికొస్తే, 'భోళా శంకర్' తర్వాత కొంత విరామం తీసుకున్న చిరంజీవి, 2025లో మాత్రం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండనున్నారు. ఆయన నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరిలో విడుదల కానుండగా, భారీ అంచనాలతో రూపొందుతున్న 'విశ్వంభర' వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.వీటితో పాటు దర్శకుడు బాబీతో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సినిమా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో వయలెంట్ డ్రామా చేయనున్నారు. శ్రీకాంత్ ఓదెల సినిమాలో చిరంజీవి సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారని సమాచారం. ఇవి కాకుండా మరో రెండు, మూడు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వయసులోనూ ఆయన చూపిస్తున్న డెడికేషన్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌తో మా ప్రేమ మొదలైంది

## : శోభిత గురించి చైతూ కామెంట్స్

నటుడు అక్కినేని నాగ చైతన్య, నటి శోభితా ధూళిపాళ వైవాహిక జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నారు. తాజాగా వారి ప్రేమ ప్రయాణం గురించి చైతన్య ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు ప్రేమలో ఉన్న ఈ జంట ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ నటుడు జగపతిబాబు హోస్ట్ చేస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే టాక్ షోలో పాల్గొన్న చైతన్య, తన భార్య శోభితతో పరిచయం ఎలా జరిగిందో సరదాగా వివరించారు.



తమ ప్రేమకథకు సోషల్ మీడియానే వేదికైందని చైతన్య తెలిపారు. “నా భార్యను మొదటిసారి ఇన్‌స్టాగ్రామ్‌లో కలుస్తానని అస్సలు ఊహించలేదు. ఆమె వర్క్ నాకు బాగా తెలుసు. ఒకసారి నేను నా క్లౌడ్ కిచెన్ గురించి పోస్ట్ పెట్టినప్పుడు, ఆమె ఒక ఎమోజీతో కామెంట్ చేసింది. అక్కడి నుంచే మా మధ్య చాటింగ్ మొదలైంది. ఆ తర్వాత మేమిద్దరం కలుసుకున్నాం” అంటూ నవ్వుతూ గుర్తుచేసుకున్నారు.తన జీవితంలో శోభిత ప్రాధాన్యతను వివరిస్తూ, “శోభిత నా భార్య... ఆమె నా అతిపెద్ద బలం, మద్దతు. ఆమె లేకుండా నేను ఉండలేను” అని చైతన్య చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్న ఆయన, వృత్తిపరంగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తున్నారు.ఇక సినిమాల విషయానికొస్తే, నాగ చైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక హారర్ థ్రిల్లర్ చేస్తున్నారు. ఇటీవలే ప్రారంభమైన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి 'కాంతార' ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా, 2026లో సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.